ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.17.02.25 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశం నుంచి 2030 నాటికి జౌళి ఎగుమతులను 9 లక్షల కోట్ల రూపాయలకు పెంచే లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.
2. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ ఈరోజు పంజాబ్‌లోని చండీగఢ్, మొహాలీలలో పర్యటిస్తారు.
3. ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళా కు వెళ్ళే ప్రయాణికుల సౌకర్యార్థం ఉత్తర రైల్వే నిన్న ఢిల్లీ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు నాలుగు ప్రత్యేక రైళ్లను నడిపింది.
4. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2025లో నిన్న రాత్రి వడోదరలో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ 6 వికెట్ల తేడాతో UP వారియర్స్ పై విజయం సాధించింది.

--------------------

**NT. PM-BHARAT TEX 2025**

దేశం నుంచి 2030 నాటికి జౌళి ఎగుమతులను 9 లక్షల కోట్ల రూపాయలకు పెంచే లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన భారత్ టెక్స్ 2025 కార్యక్రమంలో నరేంద్ర మోదీ

ప్రసంగిస్తూ, గతేడాది దేశ జౌళి ఎగుమతులు 7 శాతం వృద్ధిని నమోదు చేశాయన్నారు. ప్రస్తుతం జౌళి ఎగుమతి చేసే దేశాల్లో భారత్ ఆరో స్థానంలో ఉందని ప్రధానమంత్రి తెలిపారు. హై-గ్రేడ్ కార్బన్ ఫైబర్‌ను తయారు చేసే దిశలో దేశం ముందుకు సాగుతోందని మోదీ అన్నారు. జౌళి రంగానికి నైపుణ్యం, ప్రతిభ గల వారిని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వస్త్రాల్లో దేశ సాంస్కృతిక వైవిధ్యం ప్రతిబింబిస్తోందని మోదీ అన్నారు. ఇంతకుముందు భారతీయులు ఇతర దేశాలు సూచించిన దుస్తులను ధరించేవారని, అయితే ఇప్పుడు ఏమి ధరించాలో మనదేశం ప్రపంచానికి చెబుతోందని పేర్కొన్నారు. చేనేత కళాకారుల నైపుణ్యం ప్రపంచానికి చేరువ కావాలని, వారి సామర్థ్యాలు, అవకాశాలు కూడా పెరగాలన్నారు. చేనేతను ప్రోత్సహించేందుకు గత పదేళ్లలో రెండు వేల 400కు పైగా పెద్ద ఎత్తున మార్కెటింగ్ కార్యక్రమాలు నిర్వహించామని ప్రధాన మంత్రి తెలిపారు.

**NSD**

--------------------

**VP- VISIT**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఈరోజు పంజాబ్‌లోని చండీగఢ్, మొహాలీలలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా మొహాలిలోని నేషనల్ అగ్రి-ఫుడ్ అండ్ బయోమ్యానుఫ్యాక్చరింగ్ ఇన్‌స్టిట్యూట్ (NABI)కి ఉప రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్

అధ్యాపకులు, విద్యార్థులతో జరిగే సమావేశానికి కూడా జగదీప్ ధన్ ఖడ్ అధ్యక్షత వహిస్తారు.

**NSD**

--------------------

**MORN. JAISHANKAR INDIAN OCEAN CONFERENCE**

ఒమన్ రాజధాని మస్కట్‌లో జరిగిన హిందూ మహాసముద్ర సదస్సు సందర్భంగా మారిషస్, మాల్దీవులు, నేపాల్, భూటాన్, శ్రీలంక దేశాలకు చెందిన విదేశాంగ మంత్రులతో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ నిన్న సమావేశమయ్యారు. మారిషస్ విదేశాంగ మంత్రి ధనంజయ్ రితీష్ రాంఫుల్‌తో సమావేశంలో మంత్రి, ఇరు దేశాల మధ్య ప్రత్యేక స్నేహపూర్వక బంధాలను మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటించారు. రామ్‌ఫుల్‌తో డాక్టర్ జైశంకర్‌కి ఇది మొదటి సమావేశం.  మాల్దీవుల విదేశాంగ మంత్రి అబ్దుల్లా ఖలీల్‌తో సమావేశంలో, భారత్-మాల్దీవుల సహకారానికి సంబంధించిన అనేక కోణాలపై చర్చించారు. శ్రీలంక విదేశాంగ మంత్రి విజిత హెరాత్‌తో సమావేశమై, ఇరు దేశాల మధ్య విస్తృత సహకారంపై చర్చించారు. శ్రీలంక ఆర్థిక పునరుద్ధరణ, పురోగతికి భారత్ కట్టుబడి ఉందని కూడా మంత్రి పేర్కొన్నారు. ఒమన్ పర్యటన సందర్భంగా, డాక్టర్ జయశంకర్... ఒమన్, బ్రూనై, ఇరాన్ దేశాలకు చెందిన విదేశాంగ మంత్రులను కూడా కలిశారు. బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండీ తౌహిద్ హోస్సేన్‌తోనూ మంత్రి సమావేశమయ్యారు. 8వ హిందూ మహాసముద్ర సదస్సును ఇండియా ఫౌండేషన్, ఒమన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సహకారంతో మస్కట్‌లో నిర్వహిస్తోంది.

**NSD**

--------------------

**BSF BGB CONFERENCE**

ఈరోజు నుంచి ఈనెల 20వ తేదీ వరకు భారత సరిహద్దు భద్రతా దళం(BSF), బంగ్లాదేశ్ బోర్డర్ గార్డ్(BGB) ల మధ్య 55వ డైరెక్టర్ జనరల్ స్థాయి సరిహద్దు సహకార సమావేశాన్ని BSF ఢిల్లీలో నిర్వహించనుంది. ఇందులో భాగంగా BSF డైరెక్టర్ జనరల్ దల్జీత్ సింగ్ చౌదరి నేతృత్వంలోని భారత BSF ప్రతినిధి బృందం, BGB డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ మహ్మద్ అష్రఫుజ్జామాన్ సిద్ధిఖీ నేతృత్వంలోని BGB ప్రతినిధి బృందంతో సమావేశమవుతుంది. సరిహద్దు సంబంధిత సమస్యలపై చర్చించేందుకు, ఇరు దేశాల సరిహద్దు రక్షణ దళాల మధ్య మెరుగైన సమన్వయం కోసం ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో BSF సిబ్బంది, భారతీయ పౌరులపై బంగ్లాదేశ్ కు చెందిన దుండగుల దాడిని, సరిహద్దు నేరాలను నిరోధించడం సహా పలు అంశాలపై చర్చలు జరుగుతాయి.

**NSD**

--------------------

**REV KUMBH MELA- SPECIAL TRAIN**

ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాకు సందర్శించే ప్రయాణికుల సౌకర్యార్థం ఉత్తర రైల్వే నిన్న ఢిల్లీ నుంచి ప్రయాగ్‌రాజ్‌కి నాలుగు ప్రత్యేక రైళ్లను నడిపింది. నాలుగు రైళ్లలో ఒకటి ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్ నుంచి, మిగిలినవి న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ నుండి నడుపుతున్నట్లు ఉత్తర రైల్వే  ప్రజా వ్యవహారాల ప్రధాన అధికారి

హిమాన్షు శేఖర్ ఉపాధ్యాయ్ తెలియజేశారు. ఈ రైళ్లు బయలుదేరే సమయాన్ని ప్రతిరోజు మధ్యాహ్నం 3 నుండి రాత్రి 9 గంటల వరకు షెడ్యూల్ చేసినట్లు తెలిపారు. మహాకుంభమేళాకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఈరోజు మరో ఐదు ప్రత్యేక రైళ్లను షెడ్యూల్ చేసినట్లు కూడా హిమాన్షు శేఖర్ తెలిపారు.

**NSD**

--------------------

**MAHAKUMBH - VOX POP**

ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళాలోని త్రివేణి సంగమంలో నిన్న కోటి 36 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. దేశ, విదేశాల నుండి లక్షలాది మంది భక్తులు మహాకుంభ మేళాను సందర్శిస్తున్నారు. ఇప్పటి వరకు 52 కోట్ల 83 లక్షల మంది భక్తులు సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఆకాశవాణి ప్రతినిధి తెలియజేశారు.

**NSD**

--------------------

**NT. WPL CRICKET**

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2025లో నిన్న రాత్రి వడోదరలోని కోటంబి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ 6 వికెట్ల తేడాతో UP వారియర్స్ పై విజయం సాధించింది. 144 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ జెయింట్స్ 18 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ ఆష్లీ గార్డనర్ 52 పరుగులు చేయగా, డియాండ్రా డాటిన్ 33, హర్లీన్ డియోల్ 34

పరుగులు చేశారు. అంతకుముందు గుజరాత్ జెయింట్స్ టాస్ గెలిచి  బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన UP వారియర్స్ నిర్ణీత ఇరవై ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. కెప్టెన్ దీప్తి శర్మ 39 పరుగులు చేయగా, ఉమా చెత్రీ 24 పరుగులు చేశారు. ఈరోజు జరిగే మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు  ప్రారంభమవుతుంది.

**NSD**

--------------------

**RAILWAY- EX GRATIA**

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన ప్రమాదంలో మరణించిన 18 మందికి భారతీయ రైల్వే శాఖ 10 లక్షల రూపాయలను ఎక్స్ గ్రేషియాగా ప్రకటించింది. తీవ్ర గాయాలపాలైన ముగ్గురు ప్రయాణికులకు ఒక్కొక్కరికి 2.5 లక్షల రూపాయలు అందించినట్లు భారతీయ రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది. సాధారణ గాయాలైన 12 మందిలో 10 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందించినట్లు, మిగిలిన ఇద్దరికి కూడా ఎక్స్గ్రేసియా అందించే పనిలో ఉన్నామని ఆ శాఖ పేర్కొంది. ఇప్పటివరకు మొత్తం 195 లక్షల రూపాయలకు పైగా ఎక్స్ గ్రేషియా అందించినట్లు ఆ శాఖ తెలిపింది.

**NSD**

--------------------

**IPL 2025**

ఐపీఎల్ 2025 సీజన్ మార్చి 22వ తేదీన ప్రారంభం కానుందని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు నిన్న ప్రకటించింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో జరిగే మొదటి మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ తో, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. 23వ తేదీన హైదరాబాద్ ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లు పోటీ పడతాయి. IPL లో పది జట్లను 2 గ్రూపులుగా విభజించారు. గ్రూప్ A లో చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు ఉండగా, గ్రూప్ Bలో ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు ఉన్నాయి.

**NSD**

--------------------

**ASIAN JUNIOR TEAM CHAMPIONSHIPS 2025**

ఆసియా జూనియర్ టీమ్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్ 2025 పోటీల్లో నిన్న హాంకాంగ్ స్క్వాష్ సెంటర్‌లో జరిగిన పోటీల్లో భారత పురుషులు, మహిళల జట్లు కాంస్య పతకాలను గెలుచుకున్నాయి. మలేషియాతో జరిగిన సెమీ ఫైనల్ పోరులో భారత పురుషుల జట్టు ఓడిపోగా, అనాహత్ సింగ్ నేతృత్వంలోని మహిళల జట్టు ఆతిథ్య హాంకాంగ్ జట్టు చేతిలో ఓడిపోయింది.

**NSD**

--------------------

**FRANCE-EU SUMMIT-UKRAINE**

ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఈరోజు ఉక్రెయిన్ వివాదంపై అత్యవసర శిఖరాగ్ర సమావేశం నిర్వహించనున్నారు.

**NSD**

--------------------

**SANJIO NP-I 16.02.2025**

**NT. PM-BHARAT TEX 2025**

**Prime Minister Narendra Modi today said that government aims to increase the textiles exports to nine lakh crore rupees by 2030 from the present three lakh crore rupees. Addressing the gathering at Bharat Tex 2025 at Bharat Mandapam in New Delhi, Mr Modi said, country's textiles and apparel exports registered seven per cent growth last year. He highlighted that India is the sixth largest textiles and apparels exporter today. He said, India is moving ahead in direction of manufacturing high-grade carbon fibre. The Prime Minister also stated that Government is working on creating skilled talent pool for textile sector.**

Prime Minister Modi said that India's cultural diversity is reflected in the textiles originating from different parts of the country. Mr Modi said the vision of Farm, Fibre, Fabric, Fashion and Foreign has become a mission which is expanding areas of growth of India. **The Prime Minister stated that earlier, Indians used to wear clothes that other countries suggested but now, India will tell the world what to wear. He also said that the skill of handloom artisans should reach the world, and their capabilities and opportunities should also increase. He informed that in the last ten years, more than two thousand 400 big marketing events have been organized to promote handlooms.**

Mr Modi also visited the exhibition area and interacted with the exhibitors. Bharat Tex 2025, a major global event, is being held from February 14th to 17th. The event brings together the entire textile value chain, from raw materials to finished products, including accessories, under

one roof. Bharat Tex platform is the textile industry’s largest and most comprehensive event comprising a mega expo, spread across two venues, and showcasing the entire textile ecosystem.

**<><>ANUPAM/PH/SUPARNA/2121 HRS**

**TRIPTI::JAIRAJ MP-I 17.02.2025**

**MORN. JAISHANKAR INDIAN OCEAN CONFERENCE**

External Affairs Minister Dr. S Jaishankar held meetings with his counterparts from Mauritius, Maldives, Nepal, Bhutan and Sri Lanka on the sidelines of Indian Ocean Conference in Oman's capital Muscat yesterday. During his meeting with his Mauritian counterpart Dhananjay Ritish Ramful, Dr. Jaishankar emphasised upon the commitment to further strengthen "special bonds of friendship" between two nations. It was Dr Jaishankar's first meeting with Ramful. The External Affairs Minister, during his meeting with his Maldivian counterpart Abdulla Khaleel, discussed many facets of India-Maldives cooperation. With his Sri Lankan counterpart Vijitha Herath Dr Jaishankar discussed wide-ranging cooperation between two nations. He also expressed India's commitment to the economic recovery and progress of Sri Lanka.

During his visit to Oman, Jaishankar also met his counterparts from from Oman, Brunei and Iran on the sidelines of Indian Ocean Conference. He also held a meeting with Bangladesh Foreign Affairs Advisor Md. Touhid Hossain. The 8th Indian Ocean Conference is being organised by India Foundation in association with Oman's Ministry of Foreign Affairs in Muscat on February 16-17, 2025.

**<><><>CB/0453**

**SANJIO EP-I 16.02.2025**

**VP- VISIT**

Vice-President Jagdeep Dhankhar will be on a one-day tour to Chandigarh and Mohali in Punjab tomorrow. During his visit, he will be the Chief Guest at National Agri-Food and Biomanufacturing Institute (NABI), Mohali. The Vice-President will also preside over an interactive session with the faculty and students of Indian Institutes of Science Education and

Research.

**<><>RAHISUDDIEN/2014**

**SANJIO EP-I 16.02.2025**

**REV KUMBH MELA- SPECIAL TRAIN**

Northern Railways today **operated** four new Maha Kumbh Mela Special trains from Delhi to Prayagraj for the convenience of passengers and to clear extra rush during Maha Kumbh Mela. Chief Public Relations Officer of Northern Railways, Himanshu Shekhar Upadhyay, informed that out of four trains, one is being operated from Anand Vihar Railway station and rest are from New Delhi Railway Station. He added that the timing of departure of these trains have been scheduled between 3 PM to 9 PM daily. **Five more special trains have been scheduled for tomorrow to facilitate devotees traveling to Mahakumbh.**

Our correspondent reports that train number- 0 4 4 2 0, and 0 4 4 2 2 and another train 0 4 4 1 8 are being operated from New Delhi Railway station to Prayagraj Junction, and train number 0 4 4 2 4 is from Anand Vihar Railway station.

**<><>RAHISUDDIEN/2049**

**JEETENDRA:KR NP-I**
**16-02-2025**

**BSF BGB CONFERENCE**

The 55th Director General Level Border Co-ordination Conference between Border Security Force and Border Guard Bangladesh, BGB will be organized by BSF in Delhi from tomorrow to 20th February. During this conference, BSF delegation of India led by Director General, BSF, Daljit Singh Chawdhary will meet BGB delegation headed by Director General, BGB, Major General Mohammad Ashrafuzzaman Siddiqui.

The conference is being organized to discuss the border related issues and for better coordination between both Border Guarding Forces. During the course of conference, discussions will be held on prevention against attack/assault on BSF personnel and Indian civilians by Bangladesh based miscreants, and how to prevent trans-border crimes, and other

issues.
**<><>Suparna/2158HRS**

**JEETENDRA NP-II 16.02.2025**
**IPL 2025**

The IPL 2025 season will kick off on March 22, the Board of Control for Cricket in India (BCCI) announced today. Into its 18th season, the Indian Premier League (IPL) is the most lucrative franchise-based T20 cricket tournament in the world. The IPL 2025 schedule kicks off with reigning champions Kolkata Knight Riders hosting Royal Challengers Bengaluru at the iconic Eden Gardens Stadium in Kolkata on March 22. Next in the list of matches for IPL 2025 is Sunrisers Hyderabad vs Rajasthan Royals on March, 23. The Sunday afternoon match will be played at the Rajiv Gandhi International Stadium in Uppal, Hydereabad.This year's IPL will follow the same format as last season with 10 teams competing for the title. The teams have been divided into two groups of five.

**Group A**: Chennai Super Kings (CSK), Royal Challengers Bengaluru (RCB), Rajasthan Royals (RR), Punjab Kings (PBKS), Kolkata Knight Riders (KKR)

**Group B:** Mumbai Indians (MI), Gujarat Titans (GT), Delhi Capitals (DC), Sunrisers Hyderabad (SRH), Lucknow Super Giants (LSG)

**NET/2232HRS**

**JEETENDRA NP-II 16.02.2025**

**NT. WPL CRICKET**

In the Women's Premier League 2025, Gujarat Giants defeated UP Warriorz by 6 wickets at Kotambi Stadium in Vadodara tonight in the second match of the tournament. Chasing a target of 144 runs, Gujarat Giants reached the target with six wickets in hand in 18 overs. Captain Ashleigh Gardner led from the front and scored 52 runs. Ashleigh Gardner was was adjudged player of the match . Deandra Dottin unbeaten 33 and Harleen Deol unbeaten 34 scripted an important partnership to complete the chase emphatically. Earlier, the Gujarat Giants had won the toss and elected to bowl first. Batting first, UP Warriorz made 143 for 9 in the stipulated twenty overs, with skipper Deepti Sharma amassing 39. Uma Chetry posted 27-ball 24. Priya Mishra was the pick of the bowlers, who claimed three wickets. Skipper Ashleigh Gardner and Deandra Dottin took two wickets each while Kashvee Gautam claimed a wicket. The Gujarat Giants lost their opener against Royal Challengers Bengaluru. This is UP Warriorz first game of the season.

Tomorrow, Delhi Capitals will take on Royal Challengers Bengaluru at Kotambi Stadium in Vadodara. The match will start at 07:30PM.

**NET/2332HRS**

**JEETENDRA NP-II 16.02.2025**

**ASIAN JUNIOR TEAM CHAMPIONSHIPS 2025**

In Squash, the Indian men’s and women’s teams won bronze medals at the Asian Junior Team Championships 2025, which concluded at the Hong Kong Squash Centre today. The Indian men’s team lost its semi-final clash against Malaysia while the women’s team, led by Anahat Singh, was beaten by hosts Hong Kong. The losing semi-finalists are awarded bronze medals at the Asian Junior Team Squash Championships. This was the 22nd edition of the Asian Junior Team Championships, first held in 1983. India men, champions in 2011 and 2017, have now claimed 19 medals (two gold, six silver, 11 bronze). Meanwhile, Indian women, winners in 2003 and 2013, have won 12 medals (two gold, two silver, eight bronze) in the event’s history.

**NET/2223HRS**

**JEETENDRA NP-II 16.02.2025**

**FRANCE-EU SUMMIT-UKRAINE**

French President Emmanuel Macron will host European leaders, including Britain's prime minister for an emergency summit on the Ukraine conflict tomorrow after US officials suggested Europe would have no role in any talks on ending the conflict. The French presidency has said that Macron had called for the "consultation talks" and that they would address the tumultuous change in the US approach to Ukraine and the attendant risks to the security of the European continent. German Chancellor Olaf Scholz, Polish Prime Minister Donald Tusk, NATO Secretary General Mark Rutte, Italian Prime Minister Giorgia Meloni and Ursula von der Leyen and Antonio Costa from the European Union are expected to be at the summit. US President Donald Trump stunned European allies in NATO and Ukraine last week when he announced he had held a call with Russian President Vladimir Putin without consulting with them and would start a peace process. Trump's Ukraine envoy Keith Kellogg jolted Europe further yesterday when he said it would not have a seat at the table for Ukraine peace talks, even after Washington sent a questionnaire to European capitals to ask what they could contribute to security guarantees for Kyiv.

**NET/0142HRS**

**SANJIO EP-I 16.02.2025**

**RAILWAY- EX GRATIA**

Indian Railways has given 10 lakh rupees as an ex gratia amount to the next of kin of the 18 persons killed in the accident that occurred at New Delhi Railway Station last night. Indian Railways said in a statement that 2.5 lakh rupees each were given to the three passengers with grievous injuries. One lakh rupees each have been given so far to ten injured passengers with simple injuries, out of the total 12 people with simple injuries. Railways is in the process of providing financial assistance to the remaining two injured. A total of over 195 lakh rupees have been given so far as ex gratia amount.

The statement said that out of the total 15 injured passengers, 11 passengers have been discharged from the hospital after providing proper medical treatment, and four passengers remain admitted in the hospital.

**<>RAHISUDDIEN/2036**

**SANJIO : PAWAN EP-I 16.02.2025**

**MAHAKUMBH - VOX POP**

Over one crore 36 lakh devotees today took the holy dip till 6 pm this evening at the Triveni Sangam of Mahakumbh in Prayagraj. The grand festival continues to draw millions of devotees from across the world. Our correspondent reports that so far 52 crore 83 lakh devotees have taken the holy in the Sangam so far.

**<>ADARSH/ABHISHEK/PRAYAGRAJ/MAIL/2031 HRS**